# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 25-02-2016**

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి, ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వున్న ప్రభుత్వం గత ఏడాదిలాగానే వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా తగిన ఆర్థిక సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి విద్యుత్ శాఖపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ సలహాదారు జి.ఆర్.రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, జెన్కో సిఎండి డి. ప్రభాకర్ రావు, అధికారులు అరవింద్‌కుమార్, బి.పి.ఆచార్య, నర్సింగరావు, రామకృష్ణారావు, శివశంకర్, నవీన్ మిట్టల్, రఘురామారెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు, ఇతర వర్గాలకు అందిస్తున్న విద్యుత్ సబ్సిడీల వల్ల విద్యుత్ సంస్థలపై పడే భారం ప్రభుత్వం భరిస్తుందని సిఎం చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలకు సహకారం అందించే ఒరవడి కొనసాగించాలని నిర్ణయించారు. ఎవరెన్ని వత్తిడిలు తెచ్చినా ప్రైవేటు కంపెనీలకు విద్యుత్ ఉత్పత్తి అప్పగించేది లేదని, జెన్కోకు మాత్రమే అవకాశం ఇచ్చామన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారుతుందని, అప్పుడు జెన్కో లాభాలు గడిస్తుందని, దాని ఫలితం ప్రజలకు దక్కుతుందన్నారు. అప్పటిదాకా జెన్కోకు, ట్రాన్స్ కో కు, డిస్కంలకు ప్రభుత్వ సహకారం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు కట్టాల్సిన విద్యుత్ బకాయిలు వంద శాతం వచ్చే విధంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వాటికి ప్రీ పెయిడ్ మీటర్లు పెడతామన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**